"పరూధిని ప్రవరాఖ్యుణ్ణి ప్రేమించింది." కొంతమౌనంతడు "నువ్వంటే ఇష్టపడుతున్నాడని, నీ చుట్టూ తిరుగుతున్నాడనీ నీకు నిర్లక్ష్యమూ, అహంకారమూ... ఎవ రక్కా ఆ లక్ష్మీకాంత్! అసలున్నాడా? అతణ్ణి నొప్పించేందుకు కాకపోతే ఎందుకు సృష్టించినట్లు? చేసే తప్పుకి శిక్షను తక్కువగా యోచించి ఉంటావ్? అవునా? నువ్వు ఎదిగాననుకుంటున్నావు కాని, ను వ్వింకా చిన్నపిల్లవే, అక్కా!"

"నే చెప్పానా నీకు నే ఇప్పుడు బాధ పడుతున్నానని?"

"లేదక్కా! బాధను మనసున దాచుకున్నా ననుకుంటున్నావు. ప్రపంచానికి తెలియటం లేదనుకుంటున్నావు. కాని, మనసును ముఖం బయటపెడుతుందక్కా."

రేఖ కండ్లు మూసుకుంది. చేతుల్లో ముఖం దాచుకుంది.

"ఇప్పుడు దూరమయాడని కండ్లను తడువుకుంటున్నావు. మనసును బరువెక్కించు కుంటున్నావు."

మనిషి కన్ను చెదిరి పోయేది ప్రపంచ సంపదలు చూచి. ఆ మెరుగు తరిగి పోయేదే అయినా, భ్రమ పడడం సర్వసాధారణం.

—హారే

"వద్దు, స్వరూపా! నన్ను చంపకు. నే చచ్చిపోయాను. అందరూ నే నద్భుత సౌందర్యాన్ని, నాలాటి యథార్థంకోసం రాజ్యాలు వదులుకొని రక్తపాతం సృష్టించుకున్నారని నన్ను గొప్పదానిగాచేసి కబుర్లు చెప్పి చెప్పి శిఖరాగ్రానికి తీసుకుపోయి పదిలిపోయారు. దారి తెలియక, అహంకారం చావక నన్ను నేనే పడదోసుకున్నాను. అత డెక్కడికి పోలేడని, నా ప్రేమకోసం ప్రాధేయపడతాడని నిన్ను నేనే వంచన చేసుకున్నాను." ఆ గొంతున తొణికిన బేలతనానికి స్వరూప కండ్ల తడి మెరిసింది.

అక్కకు దగ్గరగా వెళ్ళి భుజాన చేయివేసింది. "ప న్నతణ్ణి వెతకమంటావా? నాన్నగారికి చెపుతాను ఈ సంబంధం వద్దని."

చెల్లెలి చేతిని తన చేతిలోకి తీసుకుంది రేఖ. "వద్దు, స్వరూపా, వద్దు! ఈ సంబంధానికి ఏం తక్కువ? చదువుకున్న వాడు. ఆస్తి ఉంది. చెల్లెలు మినహా మరింకే బంధువులు లేనివాడు." రేఖ పెదవులు విషాదం మధ్య వణికినాయి. "నే హర్షుణ్ణి గురించి ఇంకా బాధపడాలి. అతడు జీవితాన లేని వెలితిని తలుచుకుని గుండె పగిలేలా ఏడ్వాలి. అందుకయినా నే నతనికి దూరం కావాలి. నే నీ సంబంధాన్ని ఇష్టపడుతున్నాను. నువ్వు బయటకు వెళ్ళు, స్వరూపా! నన్ను ఒంటరిగా ఉండనివ్వు. ఉండనివ్వవా?"

స్వరూప బయటకు వెళ్ళి తలుపు మూసింది.

* * *

మూసి ఉన్న తలుపులు తెరిచి లోపల కడుగిడి గడియవేశాడు రామచంద్రమూర్తి.

ఆ గదిని అగరుపత్తుల పరిమళం ఉంది. పరుపు పరచబడి ఉన్న మంచాన సువాసన తీసుతున్న మల్లెపూలు లున్నాయి. మంచానికి పక్కను టేబులున తీపి, కారపు పదార్థముల సముదాయం. గాజు గ్లాసున హంసలకు పని కల్పించకుండా పాలు ఉన్నాయి. ఆ గదిని భానురేఖా ఉన్నది. కిటికీకి వారగా నిలబడి బయటకు చూస్తూంది. దగ్గరగా వెళ్ళి భుజాన చేయివేసి ఎడదకు దగ్గరగా లాక్కుని కిటికీ మూశాడు మూర్తి. అతడి చేతుల్ని మృదువుగా తప్పించింది రేఖ. 'సిగ్గు పడుతూంది.'

మంచాన పరుంది, కైట్లనుచూస్తూ. పక్కగా కూర్చున్నాడు. చేతుల పెదవుల తాకాడు. అతడి చేతిని పక్కకు నెట్టివేసింది రేఖ. 'బెట్టుచేస్తూంది.'

అతడివేపు చూసింది రేఖ. అతడి బొమ్మ మసకబారిపోయి ఆమెకు తెలిసిన బొమ్మ, మనసులో అహంకారపు తెరల వెనక మిగిలిపోయిన బొమ్మ కనిపించసాగింది. కండ్లు మూసుకుంది. కండ్లు తెరిచింది. మంచాన అటు నిలూ అతడికి తగలకుండా పొర్లాడింది.

"ఒంట్లో నలతగా ఉందా?"

తల ఊపింది రేఖ. కూర్చున్న మూర్తి లేచి దూరంగా ఉన్న వాలుకుర్చీలో పడుకున్నాడు.

సగం రాత్రి అతడికి కుర్చీన నిద్ర పట్టక మంచానికి దగ్గరగా వచ్చాడు. అతడు పరుండబోతే చేతులు జాపింది. అటుపండి ఇటు పొర్లింది. 'దొంగాట కదూ?' అతడికి తెలుసు ఆమె నిజంగానే నిద్రపోతున్నదని. మరి?

తిరిగి కుర్చీ నాశ్రయించాడు.

రెండవ రోజు.

"ఈ రోజు ఆరోగ్యంగా లేదనుకుంటాను."

రేఖ ఓ మారు అతడివేపు చూసి ముందరి జడను వెనక్కు వేసుకుంది. "అనుమాన మెందుకొచ్చింది? కులాసానే ఉంది."

మూర్తి ముఖంలో కొంత రిలీఫ్.

"నీకు తీపి ఇష్టమా? కారమా?" అది మూర్తి.

"రెండూనూ. కాని, తినాలని లేదు."

"నిజమే!" అంగీకరించాడు మూర్తి. "ఎక్కువ తింటే, అందులో నిద్ర కాస్తామా, జీర్ణం కావు."

కనుకొలకుల చివర నుండి చూసింది రేఖ అతడిని.

రేఖకు దగ్గరగా వచ్చి నడుమున చేతులు బిగించి గుండెకు దగ్గరగా లాక్కుని ఊపిరిన మదుటిని కాల్చాడు.

"నా కిష్టం లేదు." అతడి నుండి బలంగా విడివడ్డది.

మూర్తి దెబ్బతిన్నట్లు చూశాడు. "అర్పణ చేసుకోవటమా? లేక నేనా?"

కండ్లు మూసుకుంది రేఖ. మౌనం మినహా మాటల్లేవు.

"ఆల్‌రైట్. ఆ కుర్చీని పరుండలేను. రాత్రి నడుములు నొచ్చినాయి. మంచాన ఓ మూల పరుంటాను."

చెరో పట్టున పరున్నారు.

సగం రాత్రి మెలకువను రేఖ కుర్చీన నిద్రపోతూ కనుపించింది మూర్తికి.

మూడవ రాత్రి.

"నే ఉప్పు కారం తినేవాడిని. బయట చెడు తిరుగుళ్ళు అలవాటు లేనివాడిని. భార్యమీద, పెండ్లిమీద, వైవాహిక జీవితాన ఆశలుంచుకున్నాను. నిన్నుచూశాను. ఆ క్షణంలో అక్కడ మరే పెద్దలు లేనట్లయితే తలను నీ సౌందర్యంకేసి, నీ కేసి బద్దలు కొట్టుకుందామ నిపించింది కాని, ఇప్పుడే తెలుసుకున్నాను — నీ మేనిలో సోయగం నీ మనసులో లేదని."

"మీరు దురదృష్టవంతులు." ముక్తసరిగా ఏలికింది రేఖ.

"నిజమే! నా అనురాయులు చాలా మంది భార్యల్ని ఎలా లొంగదీసుకున్నారో నాకు తెలుసు. నేను మనిషిని. రాక్షసుణ్ణి కాదు. కొట్టడం, హింసించటం నాకు చేతకాదు. నేనంటే ఇష్టం లేదు. మరెందుకు చేసుకున్నావు? నీ జీవితాన్ని నాశనం చేసుకోవటం కాదు. నన్ను ఇరుకులోకి నెట్టావు."

రేఖ ఏడ్చింది. మూర్తి మరి మాట్లాడలేదు.

"ఏడవకు. ఏడుపు నీకు బాగుండదు. ఆలోచిద్దాం — ఏం చేస్తే బాగుంటుందో? రాత్రి కుర్చీన నిద్రపోయినట్లున్నావు. నిద్రపో. ఈ రాత్రి కుర్చీ నే తీసుకుంటాను."

భానురేఖ భుజం పట్టూ చేయివేసి మంచానికి దగ్గరగా నడిపించి పరుండబెట్టాడు.

భానురేఖ భర్త ఇంటికి బయలు దేరింది.

* * *

మధ్యను కారులో అడిగాడు మూర్తి. "ఎవ రతను?"

భర్త మాట అర్థంగాక, అతడి ముఖం చూసి, అతడి భావం అర్థమై తల వంచుకుంది.

"హర్షవర్ధనుడు."

"అదృష్టవంతుడు."

* * *

"ఎవరతను?"

కారు దిగి లోపలకు వచ్చిన రాజ్యాన్ని చూస్తూ అడిగింది రేఖ. జడ అల్లుకుంటూ కారులో అతణ్ణి కిటికీ నుండి గమనించింది రేఖ. అతడు రాజ్యం నడుం చుట్టూ చేయివేసి దింపటం, చేతిని ముద్దుపెట్టుకోవటం ...

"అతనా? శివరావ్! బాగున్నాడు కదూ, వదినా?" రేఖ భుజంమీద చేయివేసి కండ్లలోకి చూస్తూ ఏలికింది రాజ్యం.

"భుజాన చేయి తియ్! పెండ్లికాని పిల్లవు. అలా పరాయివాళ్ళతో తిరిగితే లోక మేమనుకుంటుంది?"

"మేమూ, తనూ ప్రేమించుకున్నాం, వదినా! అతడి కీ ఏటితో 'లా' పూర్తవుతుంది. ఆ తరవాత ఇద్దరం పెండ్లి చేసుకుంటాం." గోళ్ళు కొరుక్కుంటూ చెప్పింది రాజ్యం.

"మీకు తెలుసా ఆ శివరావ్ ఎవరో?" తరవాత మూర్తి నడిగింది రేఖ.

"తెలుసు. రాజ్యం, అతడు ఎక్కడ ఎక్కడగా నడుస్తుంటే చూడ ముచ్చటగా ఉంది కదూ?"

"ఆ విషయం చెప్పటానికే వచ్చాను. అతడు రాజ్యానికి పరిచయలుడు. అంతే కాదు, అతడి ప్రవర్తన కూడా అంత మంచిదికాదు. అతడు చూసే చూపులు..."

"ఏ నెప్పుడు చూశాడు?" మధ్య నడిగాడు మూర్తి.

తడబడ్డది రేఖ. "రెండు మూడు పర్యాయాలు రాజ్యంకోసం వచ్చాడు. అప్పుడు ..."

"అబద్ధం." నవ్వాడు మూర్తి. "నీ కన్నా ముందునుండి నాకు తెలుసు అతడు. నా కర్థమయింది. నువ్వు ప్రేమించిన వాడికి దూరమయావు. అందుకని అందర్నీ విడగొట్టడం నీకు వినోదం."

మూర్తికేసి రేఖ తీక్ష్ణంగా చూసింది.

మరోరోజు సంధ్యాసమయాన భవనంలో లైట్లు వేసి క్రిందకు దిగివచ్చిన భానురేఖకు తోటను ఓ పొదమాటున దగ్గరగా ఒకటై చేతులు కలిపి కూర్చున్న రాజ్యం, శివరావులు కనుపించారు. కండ్లు ఎర్రబడ్డాయి. పిడికిళ్ళు అప్రయత్నంగా బిగుసుకున్నాయి! తన్ను తాను పూర్తిగా మరిచిపోయింది. వివేచన కోల్పోయింది. కసిని మనసంతా నింపుకుంది.

పక్కనే ఉన్న ఓ గిట్టి మట్టిపెళ్ళను వారి మీదకు బలంగా విసిరి భవనంలోకి పరుగెత్తి మెట్లెక్కి తన గదిలోకి పోయి, కిటికీలో గుండా బెదిరిపోయి నిలుచున్న వారిరువుర్ని చూసి బిగ్గరగా నవ్వుకుంది. నవ్వీ నవ్వీ ఏడ్చింది. కిటికీ నుండి జారి గోడకు జారగిలబడి మోకాళ్ళ మధ్య ముఖం దాచుకుని బిగ్గరగా ఏడ్చింది.

* * *

మెట్లు దిగి క్రిందకు మూర్తికి దగ్గరగా పరుగెత్తుకు వచ్చింది రాజ్యం.

"ఏమిటి, రాజ్యం, ఏమిటా హడావుడి?" చదువుతున్న పేపరు ముడిచి రాజ్యంకేసి చూశాడు మూర్తి.

"ఉదయం నుండి వదిన తన గది తలుపులు తీయలే దన్నయ్యా?"

టైము చూసుకున్నాడు మూర్తి. తొమ్మిది గంటలకు అయిదు నిమిషాలు తక్కువ. రాజ్యంతో కలిసి మెట్లెక్కి భానురేఖ గది దగ్గరకు వెళ్ళాడు మూర్తి. రాత్రి తొమ్మిది గంటలకు మూసిన తలుపుల్ని ఇంతవరకు తీయలేదంటే ...?

"రేఖా ... రేఖా!" తలుపున శబ్దం చేశాడు. అలికిడి లేదు. తిరిగి పిలిచాడు. బలమైన తలుపులు. తలుపులు కాలితో తన్నాడు. మరలా పిలిచాడు. "రేఖా ... రేఖా!" జవాబు లేదు. కిటికీ తలుపులు శబ్దం చేశాడు. లోపల మనిషి ఊపిరి లేదు. ఎప్పుడే లేదు. చుట్టుపక్కల ఇండ్ల వారు క్రమంగా గది చుట్టుపక్కల నిండిపోసాగారు. మూర్తి నుదుట చెమట పోసింది. అర్థంకాని ఆలోచనలతో శరీరం జలదరించింది.

కిటికీనో, తలుపుల్నో పగులగొట్టమంటున్నారు చుట్టూ చేరిన జనం. మూర్తికి ఊపి రాడలేదు. కిటికీని పగులగొట్టమన్నాడు. క్రిందకు నడిచి ఫామిలీ డాక్టర్‌ను అర్జెంటుగా రమ్మనమని ఫోను చేశాడు.

మరికొన్ని నిమిషాల్లో డాక్టరు బాగ్‌తో మేడమీద కొచ్చాడు. గది చుట్టుపక్కల జనాన్ని, పెకలించబడుతున్న కిటికీని అర్థంకాని దృక్కులతో చూశాడు.

"వాట్ హాపెన్‌డ్, మూర్తీ?"

మూర్తి సంక్షిప్తంగా విషయం విశదీకరించాడు.

చుట్టూ ఉన్న జనం గుసగుసలు పోతున్నారు. అందర్ని అయోమయంగా చూస్తూండిపోయింది రాజ్యం.

కిటికీ పెకలించబడ్డది. ముందు మూర్తి లోపలకు దూకాడు. తరవాత డాక్టర్ దిగాడు. ప్రపంచంలో ఉన్న సౌందర్యమంతా వెదికి వెదికి పట్టితెచ్చి ఆ మంచాన వెదజల్లినట్లుంది భానురేఖ పరున్న తీరు. వాకిట తలుపులు తెరిచారు. జనం ఒకరొకరే లోపలకు రా సాగారు. డాక్టర్ రేఖను తాకేందుకు తటపటాయించాడు. భానురేఖ శరీరం మింట వెలుగుతున్న సూర్యుడిలా ఉంది. గాలి కావాలన్నాడు. జనం ఎత్తిగించబడ్డారు. టేబుల్ ఫాన్ ఆన్ చేశాడు. నాడి చూశాడు. కనురెప్పులు ఎత్తిగించి చూశాడు. డాక్టర్ శరీరం జలదరించింది. స్టెతస్కోపును జేబులో ఉంచుకున్నాడు. బాగ్‌తో బయటకు నడిచాడు. అనుసరించాడు మూర్తి.

"ఐ యామ్ సారీ, మూర్తీ! నా కర్థంగ్రహటం లేదు. నిద్రలోనే ఉంది. నిజానికి నిద్రగాదు. నాడి నార్మల్‌లో ఉంది. ఊపిరి మామూలుగా ఉంది. నిజానికి నీ నుండి చేయగలిగింది లేదు. జనాన్ని అందర్నీ బయటకు పంపించేయండి. తనను లేపేందుకు, కదిల్చేందుకు ప్రయత్నం చేయకండి. టెట్ హెర్ టేక్ హెర్ ఓన్ టైమ్! ఎప్పుతానికి నే చెప్పలిగిం దంతే! తను లేచిన తరవాత నాకు కబురు చేయండి."

ఆ రోజు దశమి. పౌర్ణిమ నాడు కండ్లు తెరిచింది భానురేఖ. ఆ అయిదు రోజులు భానురేఖను ఎవరూ కదలించలేదు!

* * *

ఆ తరవాత ఉదయమే లేచి స్నానాదులు పూర్తయిన తదుపరి పేము కుర్చీలో పరుండి ప్రభాతాన్ని చూస్తుండిపోయేది భానురేఖ. ఆహారానికి పాలు, పండ్లు తీసుకునేది. ఎవరితో మాట్లాడేది కాదు. మౌనాన్ని పాటించేది. పొద్దున్న, సాయంత్రం ఎవరో కొందరు చూచేందుకు వచ్చేవారు. దూరంగా కూర్చుని చూసేవారు. క్రమంగా వచ్చేవారు పండో ఫలమో తీసుకు రాసాగారు. పాదాలు తాకేవారు. ఆదిలో ఆశ్చర్యతర పెట్టేది. వారు వినిపించుకోలేదు. తదుపరి మామూలయింది.

రాజ్యానికి భానురేఖ ముందుకు వెళ్ళేందుకు భయంగా ఉండేది. వదినా! అని పిలవటం మానేసింది. రాజ్యానికి తెలుసు, తానంటే వదిన కసహ్యమని! మూర్తి ఆ తరవాత ఎప్పుడూ భానురేఖ ముందుకు వెళ్ళలేదు.

కండ్లుమూసుకుని పరున్న భానురేఖ భయంకరమయిన ఏడుపు విని కండ్లు తెరిచింది. ఎదురుగా ఉన్న నడివయస్కురాలిని, చేతుల మధ్య రక్తసిక్తమైన పిల్లవాడిని చూసింది. ఒక్క ఉదుటున చేతిలో పిల్లవాడిని భానురేఖ పాదాలమీద పడేసింది ఆమె.

"నా కొడుకు, తల్లీ!" ఏడ్పు మధ్య పలికింది. "చెట్టు నుండి పడి రక్తం కక్కాడు. మాట మరిచిపోయాడు. కండ్లు తెరవలేదు. పట్నం వెళ్ళిందాకా బిడ్డ బ్రతికేనా? ప్రాణం నిలిచేనా?"

"మరి ... నేనేం చేయగలను?" చాలా మెల్లిగా పలికింది భానురేఖ. "నాకే వైద్యమూ రాదే?"

"అలా అనకు, తల్లీ! ఈ గ్రామానికి సీతాదేవిలా మమ్మేలుకోను వచ్చావు. నువ్వే కాదంటే ... ఒక్కగా నొక్క బిడ్డ ..."

ఆ ఊరి జనం ఆర్తతను కొద్ది దూరాన ఆ 'సీతాదేవి' ముఖంలోకి చూస్తూండి పోయారు.

ఆ పిల్లవాడి ముఖంలోకి భయంగా చూసింది భానురేఖ. ఆ ఏసి శరీరాన రక్తం, ఆ స్థితి ... ఎద జలదరించింది భానురేఖకు. కండ్లు మూసుకుంది. తనేం చేయగలదు? తను దేవతా? తను మామూలు మనిషి. అహంకారంతో పెరిగిన శరీర మిది. మరి?

"నీ ఇష్టం, తల్లీ!" స్థిర నిర్ణయంతో లేచింది ఆ స్త్రీ. "నీ మీద ఒడ్డనొదిలి పోతున్నాం. ప్రాణాలే తీసుకుంటావో? ఊపిరే పోస్తావో ... నీ ఇష్టం, తల్లీ."

పిల్లవాడిని చూసి, తాకి వెనక్కు తిరిగి పిందితో కలిసి మెట్లు దిగిపోయింది.

కండ్లు తెరిచిన భానురేఖకు పిల్లవాడు మినహా మరెవరూ కనుపించలేదు. ఒక్క ఉదుటున లేచి పిట్టగోడవైపు పరుగు తీసింది. ఆమె పిలుపులకు వినబడనంత దూరం వా రెళ్ళిపోయారు.

కొన్ని క్షణాలవరకు భానురేఖకు తన స్థితి అర్థంకాలేదు. తరవాత పిల్లవాడి కేసి నడిచింది. వణుకుతున్న చేతులతో ఆ పిల్లవాడిని తాకి చూసింది. ఒడలంతా నిమిరింది. తన నుదుట కుంకుమను ఆ పిల్లడి నొసట దిద్దింది. కండ్లు మూసుకుంది. భానురేఖ కనురెప్పల వెనక కదిలిన నీరు చెంపల తడిపింది.

ఆ రోజు సాయంత్రం గ్రామస్థులు తిరిగి వచ్చేసరికి భానురేఖ పాదాలకు దగ్గరగా చేతులు కట్టుకుని కూర్చున్నాడు ఆ పిల్లవాడు.

* * *

"బాబు లేచినట్లున్నాడు." వాలు కుర్చీ నుండి లేచి మెట్లకేసి నడిచింది కమల.

మౌనంగా పరున్నాడు హర్షవర్ధనుడు.

ఆకసాన మబ్బులు తొలగిపోయాయి. నక్షత్రాలు అచ్చటచ్చట మిణుకు మంటున్నాయి.

బాబును భుజాన పరుండ బెట్టుకుని పైకి వచ్చింది కమల. వానికేసి చేతులు జాపాడు హర్షవర్ధనుడు.

అతడి గుండెను బాబును పరుండబెట్టి తను వాలుకుర్చీతో కూర్చుంది. బాబుచుట్టూ చేతులు వదులుగా బిగించి, తలను పెదాలతో తాకుతుండిపోయాడు హర్షుడు.

"కమలా! బాబును నా కిచ్చేసేయ్. నే తీసుకెళతాను. పెంచుకుంటాను."

"నిజం! నీ ఆదరణలో వాడు మంచివాడవుతాడు. తీసుకుపో, హర్షా!"

చాలా క్షణాలు మాటల్లేవు.

"రేఖను నువ్విప్పుడు గుర్తిస్తావేమో లేదేమో, హర్షా?"

గొప్ప గొప్ప వేదాంత గ్రంథాలకన్న చిన్న చిన్న సూక్తులే మన గుండెకు సూటిగా తగిలి, హృదయానికి హత్తుకుంటాయి.

—మదర్ థెరిస్సా

"అంతలా మారిపోయిందా, కమలా?"

"లేదు. మునుపటికన్నా బాగుంది. ఈ సౌందర్య యథార్థంలో పవిత్రతున్న భావం కలుగుతుంది. ఇప్పుడు తన కెంతో మంది ఫాలోయర్స్. శిష్యులు. రోజూ పూజలు. అతిథులకు అన్నదానం. రేపు మమ్మల్ని చూస్తావు? ..."

"నేను చూస్తానంటే ... మరి మమ్మల్ని?"

"నే రాను. ఎందుకని అడగకు. నాకు తెలుసు, నువ్వు ఒంటరిగా తన దగ్గరకు పోగలవని. నిన్ను చేరుస్తానన్నానా నీ ముక్తికాంత దగ్గరకు? మరి ప్రత్యక్షం ఎట్లు. నిద్రపో." హర్షుడి గుండెల నుండి బాణాలు తీసుకోబోయింది. వారిని చూడు హర్షుడు.

"నా దగ్గర పరుంటాడు."

* * *

కారును పట్టణాన్ని దాటించి పదవ మైలురాయి దగ్గర ఆపింది కమల. కారు దిగాడు హర్షుడు. ఇరువురూ కారు వాసుకుని నిలుచున్నారు.

రోడ్డు కిరువైపులా ఏపుగా పెరిగిన చెట్లు. తూర్పు ఏడుమరల ప్రవహిస్తున్న నది. రోడ్డుకు రెండు వైపులా పచ్చని పంటపొలాలు. అప్పటప్పటి చెట్లు. వాటిని విరగబూసిన రంగురంగుల పూలు. దూరంగా తూర్పున మైలు దూరాన ఉన్న మేడ చూపింది కమల.

"నే వెళతాను మరి, హర్షా! ఇదిగో ఇంటి ఫోను నంబరు. ను ప్పక్కడ బయలు దేరినప్పుడు నాకు రింగ్ చేయ్! నేను నీ కోసం ఎదురుచూస్తుంటాను ఇక్కడ."

కారును వెనకకు మళ్ళించింది కమల. బ్రిడ్జి దాటేందాకా చూస్తుండిపోయాడు హర్షుడు.

నడవసాగాడు. మనసు నిర్వికారంగా ఉంది. చుట్టూ వాతావరణం బాగుంది. అతడికి ముందు వెనకల, పక్కల స్నేహితులు, పిల్లలు, పెద్దవయస్కులు ఆ ఊరిని వెలసిన సీతమ్మను గూర్చి మాట్లాడుకుంటున్నారు. హర్షుని కెక్కడా భానురేఖ పేరు గోచరించలేదు.

"ఆ రోజుల్లో అర్థంలేకుండా మనసంతా అశాంతితో నిండిపోయేది." ఓ పెద్ద వయస్కుడు పక్కను నడుస్తున్న స్నేహితుడితో గానోను చెబుతున్నాడు. "అప్పుడు ఈ దేవిని గూర్చి విన్నాను. వెళ్ళి చూశాను. నువ్వు నమ్మవు, సత్యానందం, ఆ పాదాల దగ్గర రెండు క్షణాలు కూర్చుంటే ఎంత శాంతి లభ్యమవుతుందో తెలుసా? అసలా పరిసరాల్లోనే ఉంది నిర్మలత్వం!"

"నే ప్రతి ఆదివారం వెళతాను. ఎందుకంటే ఏంచెప్పేది?" ఓయువకుడు. "తనకు కొద్ది దూరంలో తనను చూస్తూ కూర్చుంటాను. సౌందర్యం, పవిత్రత నిండిన సౌందర్యం మనసుకు రిలీఫ్‌ను, ఆనందాన్ని ఇస్తుంది, దోస్త్! ఫ్రాంక్‌గా చెప్పాలంటే తనలో అద్భుత సౌందర్యం ఉంది. తిరిగి వచ్చేటప్పుడు పాదాలకు నమస్కరిస్తాను. మంచో వారం రోజులు అలుపు లేకుండా పనిచేయగలను. లేకపోతే ఆ గవర్నమెంటు ఆఫీసుల్లో... యూ నో ఇట్స్ ఎ హెల్."

హర్షుడు నడుస్తున్నాడు. అందర్నీ ఆలకిస్తున్నాడు. ఎవరిలోనూ సంభాషించటం అతడి కిష్టం లేదు. మేడ దగ్గర కాసాగింది. వికాసమయిన మేడ, తెల్లని ఎండలో వింతగా మెరుస్తూంది. పెద్ద మెయిన్ గేటు. ఆవరణ నిండా పూలమొక్కలు. దూరంగా పది నవ్వెండు నీటిసింపులు. ఒకరొకరే కాళ్ళు, చేతులు, మోము కడుగుకుని వరండా కేసి నడుస్తున్నారు.

అంతవరకూ లేని తొట్రుపాటు ఎద నిండుగా అలుముకుంది హర్షుడికి. కాళ్ళు, చేతులు కడుగుకుని, ఎముభాన్ని నీటిలో తడుపుకున్నాడు. రుమాలుతో తుడుచుకున్నాడు. ఒళ్ళంతా నెర్వస్‌గా తోచింది. కాళ్ళు బరువుగా తోచాయి. అతి చిన్నగా నడుస్తూ వరండా చేరాడు.

'పహాంతి సింధూరమ్ ప్రబల కబరీ భార తిమిర
ద్విషాం బృందైర్బంధీ కృతమివ నవీన నార్క కిరణమ్.'

చీకటులనెడి పగవాండ్రకు జిక్కిన బాల సూర్యకిరణము వంటి సింధూరపు రేఖ కలిగి నీ ముఖ కాంతి యనెడి ప్రవాహపురుకు నాలుగొమ్మ ఏరెత్తిన నీ పాటపూ తెప్పుడుకు ర్షేపుకుంబగంగాక!

ఆ చుటువరి గొంతున అద్భుత ధ్వని ఉంది. అది మనసు అంతరాల మధ్య చేరి తుపుపు జలదరింప జేస్తూంది. మనసున పేరుకున్న అనుమానాలను భయంతో అటు నిటూ చెదరగొట్టే శక్తి ఉంది.

వరండా స్తంభాని కానుకుని దూరానికి చూశాడు హర్షుడు. కిస్తు కాలం గుండె నిండా నిండి ఆగి మామూలయింది. రిక్షాల్లు, మంది. విద్యుత్ ఇంజన్లు చేయబడి నట్టయి చూపు నిలిచిపోయింది.

సింహాకృతి కలిగిన ఆసనాన పులితోలు పరచబడి, దానిన నీలాకాశపు చీర ధరించి చేతుల కవే రంగురంగులు, చుట్టుట నీలపుగోట్టు తను నీలాకాశపై, తలను కిరీటంలో కూర్చుని ఉంది భానురేఖ. పాదాలకు దగ్గరగా ఎదుటను కూర్చుని 'దేవి'ని గూర్చి, దేవిమహాత్మ్యాన్ని గూర్చి వివరిస్తున్నా డో బ్రాహ్మణుడు. అదే వయస్కుడు కుడిపక్క కూర్చుని పూలను చల్లుతూ పూజ సలుపుతున్నాడు.

హర్షుడికి త నెరిగిన భానురేఖ మినహా మరెవరూ గోచరించలేదు. అంత జన సమూహమూ ఆ క్షణంలో ఆ ప్రదేశాన మాయమైనట్లయితే పరుగిడి ఆమెకు దగ్గరై మెడను కౌగలించుకుని, ఆమె దూరమై కలిగించిన వియోగాన్ని, ఖేదాన్ని తెలిపేవాడు.

మౌనంగా ఆసనాన కూర్చుంది. అప్పుడప్పుడు మీద ఏడే పూలను నోటిన వేసుకుంటూంది. తనులపాకును చిటికెన వేలుకు చుట్టి అడుగు మడిచి, వేలు తీసి పూలు లోపలుంచి తను పైపైన ఉనిసి పైన మడిచి పాదాల మీద వేసుకుంటూంది. అప్పుడప్పుడు కండ్లు మూసుకుంటూంది. మధ్య మధ్యను చీర సరిజేసుకుంటూంది.

పరండాన గోడన భానురేఖ ఫొటోలు. కలర్‌వి. అనేక భంగిమలవి.

వరండాలోంచి హర్షుడు దూరంగా నడిచాడు. ఓ యౌవనం లోని ఆడపిల్ల ఆ ఆవరణను ఓ పొదరింట పూలమాలగా గుచ్చుతూ 'దేవి'మీదగానోను పాటలు పాడుతుంది. "ఈ యుగంలోకి వచ్చావా? శాంతి సౌఖ్యం తెచ్చావా? అమ్మా, సీతమ్మా!"

గేటు దాటి బయటకు నడిచాడు హర్షుడు. ఓ చెట్టు నీడను, కాలున ఒడ్డున, చెట్టు నానుకుని కాళ్ళు జాపి కూర్చున్నాడు.

అతడికి తెలియదు, ఏ క్షణాన నిద్ర పోయాడో?

హర్షవర్ధనుడు తిరిగి కండ్లు తెరిచే సరికి కర్మసాక్షి పడమటకు పూర్తిగా

"దేవీజీ! సాల్వేషన్‌కి గురువు అవసరమా?"

అంతవరకు కనులు మూసి ఉన్న దేవీజీ కండ్లు విప్పింది. తల పంకించింది, అవసరమన్నట్లు.

"అదర్‌వైజ్ నో ఎన్ కెన్ ఎఫీక్ సాల్వేషన్."

"సాయిబాబా శిష్యులు 'బాబా' క్రీస్తు అని, క్రీస్తులోని పరిపూర్ణత్వం నింపుకున్నాడని అంటారు. మీ అభిప్రాయం?"

"ఎవరా సాయిబాబా! ఐ నో నన్. సృష్టిని యథార్థం ఒకటే! అది నేను మాత్రమే! నిజాన్ని నేనే అయి ఉన్నాను. 'మామేవయే ప్రపద్యన్తే, మాయామేతరతరన్తి తే! సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ. అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మా శుచః.'"

"నీతిని, ధర్మాలను గ్రహించటానికి మతగ్రంథాలు, బైబిలు, ఖురాను, గీత చదవటం అవసరమా?"

తల కదిలించింది. కదలికల భావం బోధపడలేదు. విడమరిచింది.

"అనవసరం. నా సమీపమునకు వచ్చితే! ది లెక్చర్ ఆఫ్ ది గురు ఈజ్ సైలెంట్! నన్ను చూస్తూ నా ఎదుట మౌనంగా కూర్చో. లుక్ ఎట్ మి, యువర్ సెల్ఫ్ కెన్ బ్రింగ్ యు ఎ లెస్. లిజన్ టు మి. యువర్ ఇయర్స్ కెన్ టేక్ ఎడ్వైజ్."

"మోక్షమనగా. . ."

"మోక్షమన్నది ఒక లోకము కాదు. అది అంతం. లక్షణంక మనస్థితియే ధర్మం. ధర్మపరిపూర్ణత మోక్షము."

తిరిగి లోపలికి నడిచాడు హర్షుడు. రంగు రంగుల పూలు.

ఆ ఆవరణనే తూర్పుగా గుడి పలె తీర్చబడి ఉన్న మందిరం. మూడు మెట్లెక్కి గడప దాటి మందిరం ఆవరణలోకి అడుగేశాడు. మందిరం స్తంభాన్ని ఆనుకుని ఇరువురు ఆడపిల్లలు శూన్యంలోకి చూస్తూ కనుపించారు. అతడిని చూసి వారు నర్దుకున్నారు. వారి మోముల ప్రసన్నత!

ఆ మందిర అంతర్భాగము మంచుపలె చల్లగా ఉంది. మధ్యను నలుచదరముగా నిలుపబడిన అద్దాల పెటిక పదునారు, పదునేడు సంవత్సరముల ఆడపిల్ల ప్రతిమ. అది మలిచిన శిల్పివాతుర్యం. కనులు చెదిరి జీవం నిండి ఆ ప్రతిమ ప్రసన్నమై అతడిని చూసి పరిచయంగా నవ్వినట్లనిపించింది. ఆ నవ్వున కొంత దిగులు. దిగులా? అర్థం కాలేదు హర్షుడికి.

ఆ ప్రతిమ రేఖది కాదు. మరి?

హర్షుడు తిరిగి లోపలకు వచ్చేసరికి అంతా నిర్మానుష్యంగా ఉంది. వరండాను

నీవద్ద డబ్బు, సంపద ఉన్నప్పుడు స్నేహితులు నీ చుట్టూ చేరతారు. ఆ డబ్బు లేనప్పుడు స్నేహం మిగులుతుంది.

—పబ్లియస్ సైరస్

వాలిపోయాడు. చాలా క్షణాలు ప్రకృతి అర్థంచేసుకుని కదలక కూర్చున్నాడు. తరవాత లేచి నడికి ఎక్కగా మరి కొంత దూరం నడిచి గుడ్డలు విప్పాడు. నదిని మోముపు, తనను తడుపుకున్నాడు.

హర్షవర్ధనుడు తిరిగి లోనికి పోయే సరికి భానురేఖను దాచేస్తూ కొందరు. వారికి పత్రికా విలేఖర్ల పోలిక, చేతుల ఫ్లాష్ కెమెరాలు, షార్టు హాండ్ నోటు బుక్స్—వారి ప్రశ్నలు, ఆమె సమాధానాలు మినహా అంతటా నిశ్శబ్దం.

మెట్లకు దగ్గరగా గమ్యం అర్థంగాక విలబడిపోయాడు.

"ఎవరు కావాలండీ?"

ఉలికిపడి పక్కకు చూశాడు హర్షుడు.

పదునాలుగు, పదునైదు సంవత్సరముల ఆడపిల్ల ఓణీ అంచుపు పీపుపుండి పడుముస బిగించుకుంటూ అతడి కండ్లలోకి ఉత్సుకతగా చూస్తూ నిలుచుంది.

'తనకు ఎవరు కావాలి? తనకు కావలసిన సౌందర్యం ఈ ఆడపిల్లకు తెలియదు.'

"దేవిని చూడాలని వచ్చారా?"

"ఊఁ. మాట్లాడాలని."

"మాట్లాడేందుకా? అంటమానా లున్నాయా? సందేహనివృత్తికా?"

మాట్లాడలేదు హర్షుడు. మౌనంగా తల ఎంకించాడు.

"ఇలా రండి."

మెట్లెక్కి ముందు దారి తీసింది. మార్గదర్శి అనుసరించాడు హర్షుడు. మెట్లు అతిక్రమించి వరండాలో కొచ్చారు.

"మీ రిలా కూర్చోండి. నే వెళ్ళి అనుజ్ఞ తీసుకొనొస్తాను."

రెండడుగులు ముందుకు నడిచి తిరిగి వెనక్కు వచ్చింది. "మీ పేరు?"

"అపరిచితుడా?"

ఆ ఆడపిల్ల నవ్వి పండ్ల తెలుపుదనం చూపి, అల ఆడించి వెనక్కు తిరిగి వరండానే ముందుకు నడిచింది.

ఆకసాన పడమట కుంకుమపువ్వు పూసింది. దూరంగా పశువులు గమ్యస్థానాలు చేరుతున్న అల్లరి. వాటి ధూళి గాలిని.

వరండాను లైట్లు వెలిగినాయి. ఆడపిల్ల తిరిగి వచ్చింది. "అనుమతించారు. ఈ వరండాను ముందుకు వెళ్ళండి. మూడవ వాకిలి."

ఆడపిల్ల మెట్లను మాయమయింది.

కొద్ది క్షణాల క్రితంవరకూ లేని ఆందోళన హఠాత్తుగా వరవరాస పాకింది హర్షుడికి. ఆలోచన లేని గుండెలు జవాబు లేని ప్రశ్నలు బరువెక్కించినాయి. మెల్లగా నడుస్తూ. . . నడిచి నడిచి ఆగి తెరిచి ఉన్న తలుపుల్ని, గదిని చూసి అరచేతుల మోము తుడుచుకుని లోపలి కడుగేశాడు.

తుడిచిన అద్దాల వలె తీర్చబడి ఉన్న ఆ విశాల మందిరం, మందిరపు గోడలు, స్తంభాలు ఆ అతి నిశ్శబ్దాన అతడి పాదాల చెప్పుల ధ్వనిని ప్రతిధ్వనింప జేశాయి.

కనులు మూసి ఈజీచైర్‌లో పరుస్తున్న భానురేఖ, కనులు విప్పింది. ఆకృతిని చూసింది. చూపు నిలిపింది. కండ్లు మూసింది. తిరిగి కనురెప్పలు విప్పింది. మనసుగ మరిచిపోయిన, గడిచిపోయిన పుటలు తిరిగి వెనకకు తిరగబడుతున్న నైజం. ఎదుటి ఆకృతి క్రమమై. . .

"హర్షా!" ఒక్క ఉదుటున లేచింది భానురేఖ.

'నేను నిన్ను ప్రేమించటం లేదు; ప్రేమించలేను. నేను నిన్ను ప్రేమించటం లేదు; నిన్ను ప్రేమించలేను!'

అతడి కేసి పరుగు తీసింది భానురేఖ. నడుమ అడుగులు తడబడి దగ్గరై, అతడు జాపిన చేతులు అన చేతుల అందుకుని హర్షుని పాదాల కుప్పలా కూలిపోయింది. ఏడ్చింది. ఎన్నో సంవత్సరాలు మనసున గూడు కట్టుకున్న దుఃఖం, వేదన అప్పుడే కదిలింపబడి సిట్లయి రోదించింది. తన చేతుల ప్రేలాడబడి పాదాల దగ్గర ఏడుపు తన్నై తడుపబడుతున్న రేఖను చూసి మనసున తొలికిన తడికంట నీరై తిరిగి, రేఖ మనకబారిపోయింది. స్తంభాన్ని ఆనుకుని గిచ్చున రేఖకు పక్కగా కూర్చుండిపోయాడు.

క్షణాల కదలిక వారిరువురి మధ్య అబద్ధం. మాటలు లేక, మాటలు రాక సముద్ర కెరటాల వలె మనసున అప్పుడప్పుడు కదిలింపబడుతున్న వేదనను పెదాల, కండ్లను ప్రదర్శిస్తూ మిగిలిపోయారు.

"ఇది. . . ఇది నిజమేనా, హర్షా! నిజమని చెప్పు." కంటిని ఇంకిపోయిన విషాదం గొంతున మెరుస్తుండగా పలికింది భానురేఖ.

"నేను నిజమే, రేఖా!"

"రేఖా!. . . నా పేరు రేఖా! నేను రేఖనా? నే మరిచిపోయాను, హర్షా, మరిచిపోయాను. ఈ ప్రజలందరు ఇన్ని రోజులు నేను దేవతనని నాకు పూజలు, పురస్కారాలు చేసి చేసి నన్ను నన్ను నుండి మరోకరిలా మారిపొమ్మన్నారు. మార్చేశారు. నేను నీతోనే నిజం కావాలి! నేను కావాలి. నా పేరు రేఖా! రేఖనా నా పేరు?"

అతడి చేతుల్ని చెంపల కాన్చుకుని హర్షుని కేసి బేలగా చూసింది.

"మరి నువ్వు రావని, నా మీది కోపంతో అపహ్యాం పెంచుకుని నన్ను క్షమించవని, ఈ వేదన నిర్విరామమని ఏ వాల్మీకో 'మా నిషాద ప్రతిష్ఠాంత' అంటూ విధించిన శాపమని ఏడ్చాను. సుదురు బద్దలు కొట్టుకున్నాను. కాని, నువ్వొచ్చావు. కుడిచెంపను కొడితే ఎడమ చెంపను చూపే మంచితనం నీది. నా తప్పు క్షమించను వచ్చావు. కదూ?"

కండ్లు మూసి తలను మెల్లగా కదిలించాడు హర్షుడు. అతడిని ఆనుకుని కూర్చుంది. కండ్లు మూసుకుంది.

అంతటా నిశ్శబ్దం. మనసును వింతగా శాంతి ఆవరించినట్లయింది హర్షుడికి. రేఖ చేలని తన చేతితో మృదువుగా తాకుతుండిపోయాడు.

"చెప్పు నువ్వేనా, హర్షా!"

తల ఊపాడు హర్షుడు. "నన్ను వదిలిపోకు, హర్షా! గతంలో నువ్వు లేని వెలిలని ఎయనున ఉన్నాను. భరించాను. ఇప్పుడు శిథిలమయాను." గొంతునిలర్థం కాని విషాదం. "నీ వెలితిని ఊహించ లేను. నన్ను వదిలిపోకేం?"

అతడి చేతిని తన మెడచుట్టూ తిప్పి బిగించుకుంది. ఇరువురూ ఆ గిచ్చున పక్క పక్కగా కూర్చుని, కదలటం ఇష్టం లేనట్లు, కదలికల మధ్య కొన్ని క్షణాలను కోల్పోవటం ఇష్టం లేనట్లు మిగిలిపోయారు.

"హర్షా! ఇది ఏం యుగం?"

"కలియుగం, రేఖా!"

"జపతో నాస్తి పాతకమ్! అని సూక్తి. ఈ యుగంలో ముక్తికి మంత్రం హరే రామ హరే కృష్ణట. కాని, నే నేనాడు జపించలేదు. నే ప్రతి క్షణం ఉచ్చరించిన నామాక్షరం 'హర్షా!' నువ్వు లేకుండా మరి ఏ ముక్తియినా నా కెందుకు, హర్షా! ఎక్కడికి పోకు. ఇక్కడేఉండు. ఏం?" రేఖ మోమున అంతులేని అలసట. అలసటను మూతలు పడుతున్న నేత్రాలు. "నాకు నిద్ర వస్తోంది. నిద్ర పోయేనా?" మత్తు కండ్లతో చూసింది రేఖ.

తల ఊపాడు హర్షుడు. అతడి కిష్టంలేదు మాట్లాడటం. అసలు అతడి మాటలు రేఖ వినే స్థితిలో ఉన్నట్లు తోచలేదు.

"అమ్మదొంగా! నిద్ర పోతే తప్పించుకుందుకు. పారిపోయేందుకు కదూ?" నవ్వుతూంది. పచ్చగా పరాలు మెడను నృత్యంగా ప్రదర్శితమై. . . అదో అందం. హర్షుని చేతిని గట్టిగా పట్టుకుంది. నవ్వు క్రమంగా మాయమయి విచారరేఖ అలుముకున్నాయి రేఖ మోమున.

"అప్పుడు ఎప్పుడో. . . గతంలో. . . వర్షంలో కదూ నన్నొదిలి పరుగెత్తావు. మళ్ళీ ఇన్ని సంవత్సరాలకు. నిన్ను తిరిగి

ప్రత్యేకమైన సమయాలకు
ప్రత్యేకమైన దుస్తులు!
బిన్‌టెక్స్ దుస్తులతో పండుగ
సరదా పదింతలవుతుంది!
ఉత్తమోత్తమమైన
దుస్తులకు బిన్‌టెక్స్!

అత్యాకర్షణీయమైన అనేక రకములు — చీరెలు,
టోపతులు, లుంగీలు, ప్రక్కగుడ్డలు, తుండుగుడ్డలు,
టూలు రగ్గులు, దుప్పట్లు, బనియన్లు, అండర్‌వేర్లు,
షూట్లకు, షర్టులకు గుడ్డలు — చేనేతవి,
పవర్‌నేతవి, మిల్లువి. నూలు, సిల్కు,
టూలు, కృత్రిమరకాలు ఇచ్చవచ్చినన్ని!
నచ్చినవి తీసుకోండి!

ఎద్దుష్టమైన గుడ్డలు —
కీయూతనిచ్చి, అమ్మేవారు:
బిన్నీ లిమిటెడ్

BINNY LIMITED

BXCM-26 TEL

పోనివ్వను. అప్పుడు అబద్ధం చెప్పాను— నిన్ను ప్రేమించటం లేదని. ఉత్తత్తికి . . ." అతడి వైపు ముఖాన్ని తిప్పి చేతిని పెదాలకు అడ్డంగా పెట్టి నాలుకను పెదాల మధ్య కదిలించింది. "నిజానికి నే నున్నది నిన్ను ప్రేమించేందుకు. అంతే! నిద్రపోతే వచ్చివారావు. నే నిద్ర పోనుగా. అం. . ."

హార్షుడి కండ్ల నీరు తిరిగి ఎడమ అరచేతిని దోసిలి బట్టుకున్నాడు. నీడ్చాడు. అతడి చేతిని పదిలి అతడి ముఖంలోకి దిగులుగా చూస్తూ కూర్చుంది.

"అలా ఏడవకు. నాకు భయం వేస్తుంది. ఎందుకు అలా? పోలీసు తొస్తారా?" ఎలిపిడి రేఖ ముఖంలోకి చూశాడు హార్షుడు. "పోలీసులంటే నీకు భయమా? నాకూనూ. . .! ఎందుకంటే . . ." హార్షుడికి దగ్గరగా జరిగి విస్పర్‌గా పలికింది రేఖ. "చెప్పకు ఎవరికీ. నే హార్య చేశాను. హంతకిని. హత్యచేశాను." అతడికి కొద్ది దూరానికి జరిగి మోకాళ్ళను ముఖం దాచుకుంది.

"హత్యనా?"

తల ఊపింది మెల్లగా రేఖ.

"రాజ్యం. . . రాజ్యలక్ష్మి. నీకు తెలియదు. మా వారి చెల్లెలు. బాగుంటుంది. చాలా మంచిది. అమాయిక. శివరావు అని 'లా' చదువుతుండేవాడు. ఇరువురు దగ్గరై ప్రేమించుకున్నారు. మనం దగ్గర గాకుండా, ప్రేమించుకున్న వాళ్ళందరూ ఇలా ప్రమాదాన దగ్గరైతే ఎలా? వారిద్దరు కలుసుకుంటుంటే ఎంత కోపమొచ్చేదని. చెప్పుచాటు మండి వారిపై రాళ్ళు రువ్వేదాన్ని. ఎంత బెదిరి పోయేవారో!"

నవ్వుతూంది. కండ్లను నవ్వు తాలూకు వెలుగులు. నవ్వు క్రమానమాయమైంది.

"రాజ్యానికి జబ్బు చేసింది. ఎన్ని వైద్యాలు చేయించారో అయిన. కోలుకో లేదు. చివరకు నా పాదాల దగ్గర ఏరుండ బెట్టారు. నాకు భయం వేసింది. ప్రతిపించలే నన్నాను. నాకు చేరువ దన్నాను. దగం లేదు అన్నాను. తప్పు పాపి అన్నాను. ఎవరూ వినిపించుకోలేదు. చివరకు నా పాదంలో తన శిరస్సు ఉన్న . . నే హార్య చేశాను. హంతకిని. హంతకిని. . ." బిగ్గరగా ఏడవసాగింది రేఖ.

నేడు, మనసు పడిన వ్యక్తి దూరం ఇంత క్రూరంగానికి దారి తీస్తుందా? అర్థం కాలేదు హార్షుడికి.

"నువ్వు దూరంగాకు. అయితే, ఇంకా . . . మరేం చేస్తావో? నన్నాదిలి పోకు?"

"హార్షా!" క్షణాల తదుపరి పలికింది. "చేసిన పాపానికి ప్రాయశ్చిత్తంగా తన కోసం దిరాన్ని, మందిరాన్ని తన శిల్పాన్ని నిర్మించాను. కాని, ప్రతిపలు మనుషుల గుర్తులకు స్వప్నాలు దాగవు. నిజం కావుగా. . ."

అంతటా నిశ్శబ్దం.

లిప్తకాలం తదుపరి పలికింది. "ఈ క్షణం శాశ్వతమయితే మరి నాకు కోరేదేమీ కోరిక లుండవు, సార్వా! దాదాపు లేరిన మనసికి నీటితో ప్రమేయమే ముంటుంది?"

అతడి స్నానాన్ని గూర్చి ప్రశ్నించింది. తను ఆలోచించింది. ప్రపంచానికి, తన చిన్నినాటి స్నేహితుడుంది, హార్షుని. తన లోని బాధనిదాసానికి దోహదకారుడి.

అతడు భోజనం చేస్తుంటే చూస్తూ కూర్చుంది.

"ఆ రోజుల్లో చాలా పర్యాయా లను కున్నాను. ఓ పూట భోజనానికి మా ఇంటి దగ్గర మిగిలిపొమ్మని చెప్పాలని. మరి ఓ రోజు నేనే స్వయంగా భోజనం సిద్ధం చేశాను. కాని, నిన్ను ఆహ్వానించ లేకపోయాను. ఎన్నో చెప్పాలనుకున్నాను. ఏమీ చేయాలనుకున్నాను. ఏనీ చెప్పు లేదు. ఏమీ చేయలేదు. మిత్ర దూరం దగ్గరిలనాన్ని పెంచుతుందంటారు. నువ్వు నా కెంత దగ్గరివ డివి."

అతడి పాదాన్ని తన చేతిని తాకింది. కంటికి దగ్గరగా చేతిని తెచ్చుకుంది.

భానురేఖ లలమరుగు నోటు పుస్తకా లను తన పేరు 'రమకోట'లా వ్రాయ బడుచు గమనించాడు. ప్రేమకు, ఇష్టానికి చిరస్థాయి లది. హార్షుని పెదవులు వేదనలో పణికినాయి.

ఆ రాత్రి భానురేఖ తెల్లని చీర ధరించింది. అదే జాకెట్ వేసుకుంది. కురుం మర్లెలు దాల్చింది. ప్రకృతి వెన్నెట స్పష్టపడింది. ప్రపంచం నిశ్శబ్దంతో రాజీ పడింది.

హార్షుని చేతిని తన చేతిలోకి తీసుకుని ఆరుబయటకు లాక్కుపోయింది. ప్రపంచం నిద్రను ఆదమరిచిన సమయ మది. అంతటా నిర్మానుష్యత. అతి నిశ్శబ్దత.

నిల్చ కాలువలు. నీటిని వెన్నెల తరగలు. ఇరువర్కం సంటపాలాలు. గాలికి వాటి కదలికం. ఇరువురూ వాటిని అధిగమించి నదికి ఎక్కగా కూర్చున్నారు. చెప్పు నాలుకని కుడికాలుని జాపి, ఎడమ కాలుని నిలువున ముడిచి నదివేపు చూస్తూండిపోయాడు హార్షుడు. అతడి ఎడమ మోకాటిని కుడి అరచేతిని బోర్లించి గడ్డాన్నాన్చి అతడి ముఖంలోకి చూస్తుండి పోయింది రేఖ.

"ఈ మధ్య కాలాన నే నెప్పుడయినా నవ్వు వచ్చానా, హార్షా?"

ఏ నిలువాసిన మల్లెచెట్టునను, అరుదైన ఇంద్రధనుస్సును ఎవరయినా మరిచి

పోతారా? మరపులేని చోట మరి గుర్తుకు రావటమేముంది?

"నన్ను తీసుకొనిపో, హర్షా! నీరందరికీ, ఈ పూజలకు దూరంగా తీసుకుపో."

"అలాగే, రేఖా! తప్పకుండా."

"అయితే, రేపు టికెటిని వేకువను. . . వెళ్ళిపోదాం ఎవరికీ తెలియకుండా?"

కొన్ని క్షణాలు రేఖ ముఖం చూసి తల కదిలించాడు హర్షవర్ధనుడు.

అతడి చేతిని తన చేతిలోకి తీసుకుని ఆనందంతో చూసింది రేఖ. "హర్షా! ఈ రోజు, ఇప్పుడు, ఈ క్షణం నా మనసులో ఎంత సంతోషంగా ఉందో ఎలా చెప్పేది? ఎన్ని మాటల్లో చెప్పేది?"

గాలిని ఎక్కడనుండో వినిపిస్తున్న శబ్దతరంగాలు. గిజిబిజిగా. 'మేరే దిల్‌మే ఆజ్ క్యా హై. తూ కహే తో మై బతాదూం. . .'

"హర్షా! నువ్వేమిటి నాకు. . . మన ఇరువురి మధ్య సాన్నిహిత్యం పేరేమిటి?" హర్షుడి దగ్గర జవాబు లేదు. "ప్రేమా? ప్రపంచంలో నిర్వచనం లేకుండా మిగిలిపోయిన పద మేదయినా ఉంటే. . . అది ప్రేమే! కదూ!"

'ముఝే దేవతా బనాకర్ తేరీ చాహతోంకే పూజా! మెరా ప్యార్ కెహా రహా హై నై తుఝే ఖుదా బనాదూం. . .!'

"నిన్ను నా కొడుకుగా అప్పగిస్తా నిన్నానా? ఇక్కడినుండి బయటకు వెళ్ళిన తదుపరి నిన్నసలు బయటకు పోనీయను."

ఆ రాత్రి అతడు మంచాన పరుంటే, తను కింద మంచానికి పక్కగా కూర్చుని, అతడు తప్పించుకు పోతాడేమో అన్నట్లు అతడి చేతిని బిగించి ఎట్టుకుని నిద్ర పోయింది.

'నే ఉప్పు కారం తినేవాడిని. బయట చెడుతిరుగుళ్ళు అలవాటు లేనివాడిని. భార్య మీద, పెండ్లి మీద, వైవాహిక జీవితం మీద ఆశలుంచుకున్నాను. నిన్ను చూశాను. ఆ క్షణంలో అక్కడ మరే పెద్దలు లేనట్లయితే తలను నీ సౌందర్యం కేసి, నీ కేసి బద్దలు కొట్టుకుందా మనిపించింది. కాని, ఇప్పుడే తెలుసుకున్నాను నీ మేనిలో సోయగం నీ మనసులో లేదని.'

రేఖ మూసిన కనురెప్పల మధ్య రంగు రంగుల తెరలు. తెరల కదలికలు. కదలికల వెనక మనుషుల స్పష్టాస్పష్ట రూపాలు. పెదవుల మాటలు. ఎవరు? ఎవరు. . . నువ్వెవరు? నా పేరు రామ చంద్రమూర్తి. భానురేఖ భర్తను.

'ఏడవకు. ఏడుపు నీకు బాగుండదు. ఆలోచిద్దాం—ఏం చేస్తే బాగుంటుందో. రాత్రి కుర్చీన నిద్ర పోయినట్లు లేవు. నిద్ర పో. ఈ రాత్రికి కుర్చీ నే తీసుకుంటాను.'

తిరిగి తెరల కదలిక. మనుషుల అస్పష్టత. అనేక జనసమూహపు కలకలం. 'మహంతి సింధూరం. టికెటు లనెడి ఏగవాంధ్రకు జిక్కిన బాల సూర్యకిరణము వంటి. . .' ఎవరూ. . . ఎవరూ. మీ రందరూ. . . ఎందు కిలా శివ మెత్తిన నాట్యం నా చుట్టూ. వెళ్ళండి... దూరంగా పొండికి ఎక్కడి పోయేమూ... ని న్నొదిలి. దేవివి. అగ్నిపవిత్రత. గ్రామా న్నొదిలిపోకు, తల్లీ, పోకు. నమ్ము కొన్ని మమ్ము చేయకు. పొదంలో పడ ద్రోయకు. . .

ఉలిక్కిపడి తల విదిల్చింది భానురేఖ. కనులు విప్పింది. పక్కగా మంచాన ఆదమరిచిన హర్షవర్ధనుడు. ప్రకృతి నిశ్శబ్దత. లేచి కిటికీకి వారగా వెళ్ళింది. ఆకాశం కింద వెన్నెట ఆదమరిచిన ప్రకృతి. నిది నిశ్శబ్దపు ప్రయాణం.

కండ్లు మూసుకుంది భానురేఖ.

సగం రాత్రి మెలుకువను హర్షుడు కనులు తెరిచేసరికి మందిర మధ్యాన ఎడమ కాలును బాసిట పట్టి ముంగిట కుడికాలును నిలిపి రెండు చేతుల మోకాలును చుట్టి మేలిముసుగున కూర్చుని కనుపించింది భానురేఖ.

హర్షుడు లేచి భానురేఖకు ఎదురుగా పేము వాలుకుర్చీన కూర్చున్నాడు. ప్రకృతిన నిండిన నిశ్శబ్దత వారిరువురి మధ్యను.

"హర్షా! పతివ్రత అయిన స్త్రీ గౌతముని గోపులాంటిది. పరజీని చేయి తగిలితేనే చనిపోతుంది. మరి నేను. . . నేనేమిటి, హర్షా!"

హర్షుడు మాట్లాడలేదు.

"ధర్మాలు ధర్మార్థాలు మనసు ప్రధానమని చెపుతున్నాయి. బహుశా నేను నీ పతివ్రతనేమో, హర్షా!"

హర్షుడికి రేఖ తెలుసు. రేఖ మనసు తెలుసు. ఈ అయిదు సంవత్సరాల కాలం లోను తను దూరమయినా, ప్రతి క్షణం తనను చదువుతూ మనసున తన నర్థం చేసుకుందుకు ప్రయత్నించాడు. తనేం చెప్పబోతుందో హర్షుడికి తెలుసు. అది అతడికి అభిలషణీయంకూడాను.

"మనిషి జీవించేది సంఘం కోసమా, తన కోసమా, హర్షా! బహుశా శరీరం సంఘం కోసం, మనసు తన కోసమేమో? నేను నీతో రాలేను, హర్షా! రాలేను. నొచ్చుకుంటున్నావా? గత రాత్రి ఇచ్చకాలాడానని. ఆదిని అహంకారంతో, ఇప్పుడు ఈ కీర్తి కోసం నిన్ను వదులుకుంటున్నానని, ఆత్మవంచన చేసుకుంటున్నానని. . . నిజమే, హర్షా! ఆత్మవంచనే!"

కొంత మౌనం!

"కాని, నీకు తెలియదు, హర్షా! ఆయన ఉత్తములు. ఇంత ప్రపంచం నా దగ్గర శాంతి లభిస్తుందంటుంది. ఇవ్వాలని ఉన్నా ఆయనకు నే అశాంతి మినహా మరేమీ బహూకరించలేకపోయాను. ఎందుకంటే, నే మనఃపతితురాల్ని. కాదా? కాదా, హర్షా?"

హర్షుడు కండ్లు మూసుకున్నాడు. మనసున భావాలెన్నో.

"పెండ్లి, ఇష్టమున్నా, లేకపోయినా అది కొన్ని ధర్మాల నిచ్చింది. ఆ ధర్మాతి క్రమణ ఎలా చేసింది? ఆయనను సంఘం ముందట ఎలా చిన్నబుచ్చేది? ప్రేమ అనేది ఒక అలౌకిక దశ. ప్రేమ సూత్రం తెలిసిన మనిషి ఇతరులను నొప్పించడు. ఆ దశకు చేరుకున్న మనుషులం—ధర్మాన్ని ఎలా నొప్పిస్తాం? నే రాలేను, హర్షా! ఈ జన్మరంతా నీ నిరీక్షణ కావాలి, నే ఇక్కడే మిగిలిపోవాలి."

దూరాన పక్షుల కలరావం. తేట నైన వెలుగులు క్రమాన ప్రకృతిని ఎరుచుకుంటూ. చాలా క్షణాలు కదల కుండా కూర్చున్నాడు హర్షవర్ధనుడు. తరవాత మెల్లగా లేచాడు.

"మరి నే వెళతాను, రేఖా!"

అతడి మాటల్ని వినిపించుకోకుండా మందిరం నుండి లొందరగా నిష్క్రమిం చింది రేఖ. అర్థంలేక నిష్క్రమణ దారి వైపు చూడసాగాడు హర్షుడు.

భానురేఖ వెండిపళ్ళెం ఉదరంతో తిరిగి వచ్చింది. "నువ్వు నన్ను అభ్యంతర పెట్టకూడదు, హర్షా!" హర్షుని పాదా లను వెండి పళ్ళెరాన ఉంచి నీటితో కడిగింది.

"ఏమిటి, రేఖా? ఏమి టీ పిచ్చి! నే మనిషిని. గొప్పవాణ్ణి చేయకు. భగవంతుణ్ణి చేయకు."

"భగవంతుడికి తను భగవంతుడినని ఎప్పుడూ తెలియదు, హర్షా! నువ్వు నా దేవుడివి. నా గోపాలుడివి."

"మరి నువ్వు రాధికవా?"

లిప్తకాలం కండ్లు మూసి తెరిచింది. దిగులుగా నవ్వింది. "నా తండ్రి పేరు వృషభానుడు. నా పేరు రాధ."

ఇరువురూ మాట్లాడకుండా ఒకరి నొకరు చూసుకుంటూ మిగిలిపోయారు.

"వెళతాను, రాధా!"

"వెళ్ళి ఏం చేస్తాడు నా గోపాలుడు?"

"బృందావనాన పిల్లనగ్రోవి ఊదు తాడు."

"నిజమా? ఊదు, కృష్ణా! ఊదు. మహాత్ముల గుహల కూర్చుని చేసే తపసు ప్రపంచానికి ఏ విధంగా ఉపయోగ మని ప్రశ్న. దాని, వారి తపఃప్రభావము దేశాన్ని సురక్షితమూ, సుభిక్షితమూ చేస్తుందని ఎందరికి తెలుసు? నీ వేణు నాదం సకల చరాచర జగత్తును ప్రేమ మయం చేయాలి. ప్రేమేకదా సృష్టికి, శాంతికి మూలము? ఊదు, కృష్ణా, ఊదు. అలిసిపోయేదాకా ఊదు."

"అలుపా? ఈ పిల్లనగ్రోవిని నీ లోని కళ నిక్షిప్తమై ఉంది, రాధా! అది పెదవిని సోకితే మరి అలుపా?"

మాట లాగిపోయినాయి. కండ్ల నీరు తిరిగినాయి. ఇరువురికీ ఇష్టం లేదు, తమ కనుపాపల తడిని పక్కవారు గమనించటం.

"వెళతాను."

"వెళతానంటే ఏం చేయను? కండ్లను తగులుకుంటాను. ఏడుస్తాను." ఏడుపు కోసం నిరీక్షిస్తూండిపోయింది. "ఏడుపుకుకూడా నా మీద జాలి లేదు. రానంటుంది, కృష్ణా!"

తనను చివరసారిగా చూసి వెనకకు తిరిగాడు హర్షుడు. చేయి పట్టి ఆపింది రేఖ.

"నా హర్షుడు క్రూరుడు కాకూడదు, హర్షా!"

ఆగి రేఖ ముఖంలోకి తేరిపార జూశాడు హర్షుడు. "అంటే?"

"ఓ ధర్మసూక్తి, హర్షా! నరుడు లేక నారి చరితార్థ కాలేదు. నారి లేక నరుడు క్రూరుడౌను. స్వరూపను గూర్చి ను వ్వెందుకు యోచించకూడదు? తనకు నువ్వంటే ప్రాణం."

హర్షుడు మాటాడలేదు. కండ్లు మూసుకున్నాడు. తలను కదిల్చాడు. అంగీకారమా? అనంగీకారమా?

మందిరాన రేఖను వదిలి ఒంటరిగా, దూరంగా నడవసాగాడు హర్షుడు. అతడిని అపాలని మనసున ఉన్నా, ఆపలేక శూన్యంలోకి, తిరిగి వెనకకు పిలవాలని జాపిన వేలు నిర్జీవం కాగా, దూరమై పోతున్న హర్షుని పాదధ్వని మనసున ప్రతిధ్వనిస్తుంటే అలాగే నిలబడి పోయింది భానురేఖ. ★

ఈ ప్రపంచంలో ప్రజాభి ప్రాయం అనే దాన్ని మించిన అసత్యం మరొకటి లేదు.

—కార్లయిల్

* * *

కీర్తికోసం ప్రాకులాడకు. దానివల్ల కష్టాలు, నష్టాలు ఎక్కువ. లాభం శూన్యం.

—పెజ్